# బాలబాలికలకు

# ఖుర్ఆన్ పరిచయం



My Little Book about Quran
*( Elementary Level )*
(Telugu)

# బాలబాలికలకు
# ఖుర్ఆన్ పరిచయం

రచన
**అబ్బాదుల్లా**

TRUST
**తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డ్)**
సందేశభవనం, ఛత్తాబజార్, లక్కడ్‌కోట్,
హైదరాబాద్-500 002.

**Bala Balikalaku Quran Parichayam**

**My Little Book about Quran *( Elementary Level )* (Telugu)**

**TIP Series No. : 185**

Author : Abbadulla

All Rights Reserved with Publishers

2$^{nd}$ Edition : July 2015

Copies : 2000

**Price : Rs.30**

ISBN : 81-88241-84-9

Published by : **Telugu Islamic Publications Trust** (Regd.)
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +040 + 24576237
e-mail: tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

# విషయ సూచిక


| | |
|---|---|
| 1. పిల్లల్లార చదవండి. అల్లాహ్ అంటే ఎవరు | 07 |
| 2. మనకు దారి చూపేది ఎవరు | 08 |
| 3. దైవసందేశాన్ని మానవాళికి అందజేసినవారు | 09 |
| 4. మానవాళికోసం అల్లాహ్ పంపిన గ్రంథాలు | 11 |
| 5. మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) | 13 |
| 6. దివ్యఖుర్ఆన్ అవతరణ | 15 |
| 7. ఖుర్ఆన్ గ్రంథాన్ని అల్లాహ్ సంరక్షించాడు | 17 |
| 8. దివ్యఖుర్ఆన్ పుస్తక రూపంలో ఎలా వచ్చింది | 19 |
| 9. దైవం ప్రసాదించిన చివరి గ్రంథం | 21 |
| 10. ఖుర్ఆన్‌కు ఉన్న పేర్లు | 23 |
| 11. దివ్యఖుర్ఆన్ అధ్యాయాలు, వివిధ భాగాలు మరియు కాండములు | 25 |
| 12. ఖుర్ఆన్‌లోని పదజాలాలు | 27 |
| 13. ఖుర్ఆన్‌లో ఉన్న సూరాలు | 29 |
| 14. ఖుర్ఆన్‌లో ఉన్న అధ్యాయాలు, వాటి పేర్లు | 31 |
| 15. దివ్యఖుర్ఆన్ పారాయణం చేసే పద్ధతి | 33 |
| 16. ఖుర్ఆన్ సులభతరం చేయబడింది | 35 |
| 17. ఖుర్ఆన్ పఠనం నేర్చుకోవడం | 37 |
| 18. ఖుర్ఆన్ పఠనం | 39 |
| 19. ఖుర్ఆన్ పఠనం సక్రమంగా చేయడం | 41 |
| 20. ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకోవడం | 43 |
| 21. నిత్య జీవితంలో ఖుర్ఆన్‌ను అనుసరించడం | 45 |
| 22. ఖుర్ఆన్ మనకు ప్రబోధిస్తుంది | 46 |
| 23. ఖుర్ఆన్ మన తోడు | 47 |
| 24. ఖుర్ఆన్ హితవులు | 48 |

# ముందు మాట

అల్లాహ్ మనకు అసంఖ్యాకమైన మేళ్ళు చేకూర్చాడు. అన్నిటికంటే గొప్ప మేలు- ఆయన మనకు మంచి జీవితం గడపడానికి తగిన విధానం నేర్పాడు. మన ప్రియప్రవక్త (సఅసం)పై ఆయన తన గ్రంథాన్ని అవతరింపజేశాడు. ఆ గ్రంథం మంచి చెడుల వ్యత్యాసానికి గీటురాయి. అల్లాహ్‌కు నచ్చిన పనులు అందులో ఉన్నాయి. ఆయన ప్రియదాసుల గుణగణాలు ఉన్నాయి. నరక శిక్ష నుండి కాపాడుకునే, స్వర్గం పొందే విధానం ఉంది. స్వర్గాన్ని అలంకరించే మార్గం అందులో చూపబడింది. ఖుర్‌ఆన్ గొప్ప మార్గదర్శక గ్రంథం. అందులో ఇహపర లోకాల ప్రయోజనాలకు సంబంధించిన చట్టాలు ఉన్నాయి. ఖుర్‌ఆన్‌ని వదిలేస్తే ఇక మనకు ఎక్కడా సన్మార్గం లభించదు.

దివ్యఖుర్‌ఆన్ 23 సంవత్సరాల కాలంలో అవసరాన్నిబట్టి కొద్దికొద్దిగా మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)పై అవతరించబడింది. ఈ గ్రంథం అవతరించబడిననాటి నుండి ఇప్పటికీ తన అసలు స్వరూపంలోనే ఉంది. ప్రళయం వరకు అలాగే సురక్షితంగా ఉంటుంది. ఇందులోని బోధనలు మానవులందరికీ, అన్ని కాలాలకూ వర్తిస్తాయి. ఇది మన జీవిత సంవిధానం, సమగ్ర చట్టం. ఇందులో సరైన విశ్వాసాలు, ఆరాధనా పద్ధతులు తెలియజేయబడ్డాయి. తల్లిదండ్రుల, బంధువుల హక్కులు ఉన్నాయి. సాధారణ ప్రజలతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని చెప్పబడింది. విద్యాశిక్షణల పద్ధతులు వివరించబడ్డాయి. ఇచ్చిపుచ్చుకోవడాలు, సంపాదించే, ఖర్చుపెట్టే పద్ధతులు ఉన్నాయి. ప్రపంచంలో శాంతి స్థాపన, దైవపరిపాలన సంస్థాపన విధానాలు పేర్కొనబడ్డాయి. ఇలాంటి మహత్తర గ్రంథంలోని విషయాలను పాటించడం ద్వారానే మనం ఇహపర సౌభాగ్యాలు పొందగలం.

**ఖుర్‌ఆన్ సంకలనం:** దివ్యఖుర్‌ఆన్ పూర్తిగా దైవప్రవక్త (సఅసం) కాలంలోనే వ్రాయబడింది. మనం ఇప్పుడు ఖుర్‌ఆన్‌ని ఏ క్రమంలో పఠిస్తున్నామో ఆ క్రమపద్ధతిని మన ప్రియప్రవక్త (సఅసం) దేవుని ఆదేశంతోనే ప్రవేశపెట్టారు. ఏదైనా ఆయత్ అవతరించినప్పుడు దాన్ని ఫలాన సూరాలో, ఫలాన చోట చేర్చి వ్రాయండని వ్రాసేవారికి చెప్పేవారు. అలాగే క్రొత్తగా ఏదైనా సూరా అవతరించినప్పుడు దాన్ని ఫలానా సూరా తరువాత పెట్టండని చెప్పేవారు. ప్రియప్రవక్త (సఅసం) కాలంలోనే వందలాది మంది అనుచరులు

ఖుర్‌ఆన్‌ని కంఠస్థం చేసుకున్నారు. ఖుర్‌ఆన్ ఆనాడే గ్రంథస్థం చేయబడింది. అయితే ఖుర్‌ఆన్ సూరాలు వివిధ రకాల వస్తువులపై వ్రాయబడ్డాయి. హజ్రత్ ఉమర్ (రజి) సలహాతో హజ్రత్ అబూబకర్ (రజి) ముఖ్యమైన సహాబీలను సంప్రదించి మొత్తం ఖుర్‌ఆన్‌ని ఒక గ్రంథంగా రూపొందించారు.

హజ్రత్ ఉస్మాన్ (రజి) పరిపాలనా కాలంలో ఇస్లాం సుదూర ప్రాంతాలకు విస్తరించింది. లక్షలాది మంది అరబ్బేతరులు కూడా ఇస్లాం స్వీకరించారు. అప్పటిదాకా విభిన్న తెగల ప్రజలు ఖుర్‌ఆన్‌ని విభిన్న రీతులలో పఠిస్తుండేవారు. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖురైష్ తెగ ఉచ్చారణ, పఠన రీతుల ప్రకారం అనేక ప్రతులు తయారుచేయించి యావత్తు ఇస్లాం రాజ్యంలో వ్యాపింప జేశారు. ఇకనుంచి అందరూ అదే ఉచ్చారణతో, అదే పఠన రీతితో ఖుర్‌ఆన్ చదవాలని ఉత్తర్వు జారీచేశారు.

**ఖుర్‌ఆన్ పఠనం :** ఖుర్‌ఆన్ గ్రంథానికి దేవుడే 'ఖుర్‌ఆన్' అని పేరు పెట్టాడు. మాటిమాటికి, బాగా చదవబడేదాన్ని ఖుర్‌ఆన్ అంటారు. అందుకే మనం ఖుర్‌ఆన్‌ని మాటిమాటికి చదువుతుంటాము. మన ప్రియప్రవక్త (సఅసం) దీన్ని నిరంతరం పఠిస్తుండేవారు. ఆయన ఒక్కోసారి ఖుర్‌ఆన్ పఠించి ఇతరులకు విన్పించేవారు; ఒక్కోసారి ఇతరుల నోట వినేవారు. ప్రతియేడూ రమజాన్ నెలలో ఖుర్‌ఆన్ మొత్తం పఠించి హజ్రత్ జిబ్రీల్ (అలై)కు విన్పించేవారు. ప్రవక్త అనుచరులు కూడా తమ సమయాన్ని ఎక్కువగా ఖుర్‌ఆన్ పఠనంలో గడిపేవారు. ఖుర్‌ఆన్ మాటిమాటికి చదవాలనిపించే గ్రంథం. ఖుర్‌ఆన్ పఠనం వల్ల ఇస్లాం పట్ల మన విశ్వాసం దృఢమవుతుంది; దేవునిపై ప్రేమ పెరుగుతుంది: ప్రవక్తల విధానాలను అనుసరించే ఆసక్తి అధికమవుతుంది: సజ్జనుల పట్ల అభిమానం జనిస్తుంది; దుష్కార్యాలు మాని మరిన్ని సత్కార్యాలు చేసే శక్తి కలుగుతుంది; దైవప్రసన్నత లభించే పనులు మరిన్ని చేయాలనిపిస్తుంది. ఈ కారణంగానే మన ప్రియప్రవక్త (సఅసం) "ఖుర్‌ఆన్ చదివే, చదివించే వాడే మీలో అందరి కంటే శ్రేష్ఠుడు" అని చెప్పారు.

ఖుర్‌ఆన్ పారాయణం (తిలావత్) అంటే ఖుర్‌ఆన్‌ని బాగా అర్థం చేసుకుంటూ చదవడం అని అర్థం. అందుకే మనం దాన్ని అర్థం చేసుకుంటూ చదువుతాము. అందులోని ఒక్కొక్క విషయాన్ని పరిశీలిస్తూ చదువుతాం.

ఖుర్ఆన్ ఒక అద్దం లాంటిది. అందులో పాఠకుడికి తనలోని మంచి చెడులేమిటో స్పష్టంగా కన్పిస్తాయి. దివ్యఖుర్ఆన్ ద్వారా ప్రయోజనం పొందడానికి మూడు విషయాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది:

1. ఖుర్ఆన్ పఠనం సందర్భంలో, ఇది అల్లాహ్ పంపిన దివ్య గ్రంథమన్న నమ్మకంతో చదవాలి. ఇందులో ఎలాంటి తప్పులుండవని, ఇహపరాల భాగ్యాలు ఇందులోనే ఉన్నాయని గట్టిగా విశ్వసించాలి. ఇలాంటి గ్రంథాన్ని వదిలేస్తే ఇక మనం ఏ విధంగా కూడా సన్మార్గం పొందలేము.

2. దివ్యఖుర్ఆన్‌ని మనం చిత్తశుద్ధితో పఠించాలి. లోకుల మెప్పు కోసం, పేరుప్రతిష్ఠల కోసం చదవకూడదు. ప్రాపంచిక ప్రయోజనాలు నెరవేర్చుకునే ఉద్దేశ్యంతో కూడా చదవకూడదు. దైవప్రసన్నతను ఆశిస్తూ మంచిని గ్రహించాలని, గుణపాఠం నేర్చుకోవాలని, పరలోకంలో స్వర్గ మహాభాగ్యాలు పొందాలని భావిస్తూ శ్రద్ధాసక్తులతో చదవాలి.

3. ఖుర్ఆన్ పఠించడానికి ముందు మనం ఆ గ్రంథంలో చదివే దైవాజ్ఞలను చిత్తశుద్ధితో ఆచరిస్తామని, ఇందులో పేర్కొనబడిన దుర్జనుల దుర్గుణాలకు, దుర్లక్షణాలకు దూరంగా ఉంటామని, సజ్జనుల సుగుణాలను అలవరచుకుంటామని నిర్ణయించుకోవాలి.

ఈ మూడు విషయాలను దృష్టిలో పెట్టుకొని ఖుర్ఆన్ పఠనం ప్రారంభిస్తే ఒక్కొక్క చెడు మనకు ముల్లయి గుచ్చుకున్నట్లు అన్పిస్తుంది. దాని పట్ల అసహ్యం కల్గుతుంది, మంచిని పాటించమని మన అంతరంగం ప్రేరేపిస్తుంది, చెడులు ఉండే దారి మనకు ఎంతో ఇరుకుగా, చీకటిగా కన్పిస్తుంది. సత్కార్యాల మార్గం ఎంతో విశాలంగా, ప్రకాశవంతంగా గోచరిస్తుంది.

ప్రభూ! ఖుర్ఆన్‌ని బాగా అర్థం చేసుకునే, అది చూపే దారిన నడిచే సద్బుద్ధి ప్రసాదించు మాకు. ఆమీన్.

- ప్రకాశకులు

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

# 1

## పిల్లల్లార చదవండి

## అల్లాహ్ అంటే ఎవరు

**అల్లాహ్ :**

సృష్టికర్త
మనందరిని సృష్టించినవాడు
భూమి, సూర్యచంద్ర నక్షత్రాల విశ్వానికి సృష్టికర్త
అన్ని వస్తువుల సృష్టికర్త
చరాచర రాసుల సృష్టికర్త
అందరికి ఉపాధి కల్పిస్తున్నాడు
అందరి అవసరాలు తీరుస్తున్నాడు
అన్ని మానవుని కోసమే సృష్టించాడు
మానవుణ్ణి అత్యున్నతునిగా సృష్టించాడు.

**అందువలన :**

ఆయనే అందరి యజమాని
విశ్వం ఆయనకు దాసోహం పలుకుతుంది
మనం ఆయనకు కృతజ్ఞులై ఉండాలి
ఆయన పట్ల విధేయులై ఉండాలి
ఆయన్నే స్తుతించాలి, ఆరాధించాలి.

# 2

## మనకు దారి చూపేది ఎవరు

అల్లాహ్:
సర్వజ్ఞుడు, అన్నీ తెలిసినవాడు
అన్ని ప్రాంతాలలో ఉండేవారికి
అన్ని కాలాలలో
మానవాళికి జ్ఞానం ప్రసాదించాడు
మనకు మంచి జీవితం గడిపే విధానం తెలిపాడు.

అందువలన:
మనం అల్లాహ్ ఉపదేశాలను పాటించాలి
అల్లాహ్‌కు విధేయులై
ఆయన్నే ఆరాధించాలి
ఆయన హితవులు నిత్యసత్యం అని విశ్వసించాలి
ఆయన చూపిన దారి జీవితాన్ని ధన్యపరుస్తుందని నమ్మాలి.

ప్రభూ:
సాటిలేని నీ మేటి హితవుల
అవగాహన కలిగించు మాకు
ప్రపంచ మానవాళికి
నీ పవిత్ర ఆదేశాలు అవసరం చేయి
పుడమిలో ఏకేశ్వరోపాసనం
వర్ధిల్ల చేయి.

## 3
## దైవసందేశాన్ని మానవాళికి అందజేసిన వారు

కొందరు ప్రత్యేక వ్యక్తులు :

వీరు అల్లాహ్ సందేశాన్ని మానవుల వరకు చేర్చారు
వారిని అల్లాహ్‌యే ఎన్నుకొన్నాడు
వీరిపై దైవాదేశాలు అవతరింపబడ్డాయి
వీరిని దైవప్రవక్తలంటారు.
వీరు అల్లాహ్ నుండి ఉపదేశాలు పొంది మానవాళికి అందజేస్తారు.

వీరిలో కొందరి పేర్లు:

ఆదం (అలైహిస్సలాం)
నూహ్ (అలైహిస్సలాం)
ఇబ్రాహీం (అలైహిస్సలాం)
మూసా (అలైహిస్సలాం)
ఈసా (అలైహిస్సలాం)

వీరికి హజ్రత్ జిబ్రాయీల్ (అలైహిస్సలాం)
అనే దైవదూత దైవోపదేశాల్ని అందజేస్తారు.
వీరి వద్దకు వచ్చిన దైవోపదేశాలను
దైవవాణి మరియు దైవగ్రంథాలంటారు.

వీరిలో దైవగ్రంథాలు పొందినవారికి
'రసూలుల్లాహ్' లేక దైవసందేశహరులంటారు.
వీరి పేర్లు పలికినప్పుడు 'అలైహిస్సలాం'
(వారికి శాంతి కలుగుగాక) అని పలుకాలి.
వీరి ద్వారానే అల్లాహ్ మానవాళిని సంస్కరించాడు.

# 4

# మానవాళి కోసం అల్లాహ్ పంపిన గ్రంథాలు

మానవాళి కోసం అల్లాహ్ పంపిన గ్రంథాలు :

అల్లాహ్ ఎన్నుకున్న ప్రత్యేక వ్యక్తులపై అవతరించబడ్డాయి

అవన్నీ గ్రంథస్తం చేయబడ్డాయి

అవన్నీ మానవాళికి మార్గదర్శకం కూడా

ఆ గ్రంథాలు అల్లాహ్ పంపిన గ్రంథాలనబడతాయి

ఆ గ్రంథాలు మానవులకు శ్రేయస్కర మార్గం చూపుతాయి

వారి జీవితాలను సుఖప్రదం చేస్తాయి.

దైవప్రవక్తలకు, దైవసందేశహరులకు ప్రత్యేక గ్రంథాలు పంపబడ్డాయి:

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్‌కు ఇవ్వబడిన గ్రంథం సహీఫా.

హజ్రత్ మూసా అలైహిస్సలామ్‌కు పంపిన గ్రంథం తౌరాతు.

హజ్రత్ దావూద్ అలైహిస్సలామ్‌కు ఇచ్చిన గ్రంథం (సామ్స్) స్తుతులు.

హజ్రత్ ఈసా అలైహిస్సలామ్‌పై అవతరించబడిన గ్రంథం ఇంజీల్.

ఈ గ్రంథాలు వివధ కాలాలలో, వివిధ జాతుల వారి హితోపదేశం కోసం పంపబడ్డాయి.

**కాని కాలక్రమేణ జరిగిందేమిటి?**

కొన్ని దైవగ్రంథాలు ప్రపంచం నుండి
కనుమరుగైపోయాయి
సహీఫా మరియు జబూర్ గ్రంథాలు
నామరూపాలు లేకుండా పోయాయి
ప్రజలు వాటిపట్ల అజాగ్రత్త వహించారు,
ఆ గ్రంథాలకు దూరమయిపోయారు
ప్రజలు కొన్ని గ్రంథాలలో తారుమారు చేస్తూ
స్వకల్పితాలను అందులో దూర్చారు
తౌరాతు, ఇంజీల్ గ్రంథాలు ఇలాంటి మార్పులకు
లోనయ్యాయి.

**చివరిగా ఏం జరిగింది?**

మున్ముందు చూద్దాం.

# 5
# మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)

మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్:

అల్లాహ్ పుడమిలో ఎందరో ప్రవక్తల్ని పంపాడు
వారందరికి హితవులనిచ్చి పంపాడు
చివరిగా మహాప్రవక్త ముహమ్మద్
సల్లల్లాహు అలైహి వ సల్లం
ప్రపంచంలో దైవప్రవక్తగా ఎన్నుకోబడ్డారు.
ఆయన ప్రవక్తలలో అంతిమ దైవప్రవక్త.
ఆయనకివ్వబడిన హితోపదేశం పరిపూర్ణం.
ఆ అంతిమ హితోపదేశమే ఖుర్‌ఆన్ గ్రంథం.
మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం
తరువాత మరో దైవప్రవక్త లేడు.
ఆయనపై అవతరించబడిన గ్రంథం
ఖుర్‌ఆన్ తరువాత
మానవాళి కోసం మరో హితవాణి లేదు.
ఈ చివరి గ్రంథం సర్వమానవాళికి మార్గదర్శిని

ఇదే ఇప్పుడు అందరికీ మోక్షప్రదాయని.

సర్వకాలాలకు సహేతుక శిక్షణనిచ్చే గ్రంథం.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం

తనపై అవతరించిన

దైవోపదేశాలను కంఠస్థం చేశారు, అనుచరులకు

కంఠస్థం చేయించారు.

గ్రంథస్థం చేయించారు కూడ.

ఈ గ్రంథం 'దివ్యఖుర్ఆన్' అనబడుతుంది.

ఈ గ్రంథం పొల్లుపోకుండ ఆనాటి నుండి

ఈనాటి వరకు సురక్షితంగా ఉంది.

అల్లాహ్ ఈ గ్రంథాన్ని రక్షించే బాధ్యత తీసుకొన్నాడు.

ఈ గ్రంథం యావత్తు మానవాళికి మార్గదర్శిని

శాశ్వత హితకారిణి కూడ.

# 6

# దివ్యఖుర్ఆన్ అవతరణ

దివ్యఖుర్ఆన్‌లో:

అల్లాహ్ పంపిన చివరి గ్రంథం
అల్లాహ్ మానవాళి కోసం పంపిన పరిపూర్ణ గ్రంథం.
హజ్రత్ జిబ్రాయీల్ (అలైహిస్సలామ్)
మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు
అల్లాహ్ నుండి అవతరింపజేయబడిన గ్రంథం
రమజాను మాసంలోని మహారాత్రిన అవతరించిన గ్రంథం.

రమజాను మాసంలోని ఈ మహారాత్రికే
లైలతుల్ ఖద్ర్ అని అంటారు.
మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై
అవతరించిన తొలి వాక్యాలు ఇలా ఉన్నాయి:

اِقْرَاْ بِاسْمِ رَبِّكَ الَّذِىْ خَلَقَ ۚ خَلَقَ الْاِنْسَانَ مِنْ عَلَقٍ ۚ

اِقْرَاْ وَرَبُّكَ الْاَكْرَمُ ۙ الَّذِىْ عَلَّمَ بِالْقَلَمِ ۙ عَلَّمَ الْاِنْسَانَ مَا لَمْ يَعْلَمْ ۚ

ఇఖ్రఅ బిస్మి రబ్బికల్లజీ ఖలఖ్
ఖలఖల్ ఇన్సాన మిన్ అలఖ్
ఇఖ్‌ర వరబ్బుకల్ అక్‌రమ్

అల్లజీ అల్లమబిల్ ఖలమ్
అల్లమల్ ఇన్సాన మాలమ్ యాలమ్.

"నీ ప్రభువు పేరున చదువు. ఆయనే మానవుణ్ణి రక్తపు ముద్ద నుండి సృష్టించాడు.
చదువు, నీ ప్రభువు ఉదారంగా అమితంగా ప్రసాదిస్తాడు. ఆయనే కలాన్ని ఉపయోగించడం నేర్పాడు. మానవునికి తెలియని విషయాలు బోధించాడు."

హజ్రత్ జిబ్రాయిల్ అలైహిస్సలామ్
తొలి దివ్యగ్రంథ వాక్యావతరణ తరువాత క్రమేపి దివ్యఖుర్‌ఆన్ వాక్యాలను,
అధ్యాయాలను, సూరాలను మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్
గారికి అందిస్తూ వచ్చారు. వాటిని మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆయన అనుచరులు కంఠస్థం చేసుకొన్నారు. మరికొందరు గ్రంథస్థం చేశారు కూడా ఈ అవతరణ ఇలా 23 సంవత్సరాల కాలం వరకు జరిగింది.
మన చేతుల్లో ఉన్న దివ్యఖుర్‌ఆన్ ఇలా ఆ కాలంలో అవతరించిన గ్రంథపు నిజప్రతి, 'ఉన్నది' ఉన్నట్లుగా అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథం 'ఖుర్‌ఆన్'.

# 7

# ఖుర్ఆన్ గ్రంథాన్ని అల్లాహ్ సంరక్షించాడు

ఖుర్ఆన్ గ్రంథాన్ని:

అల్లాహ్ పరిరక్షిస్తున్నాడు.
జిబ్రాయీల్ (అలైహిస్సలామ్)
దైవదూత మహాప్రవక్త
ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంపై
అవతరింపజేశారు.
మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం
కంఠస్థం చేసుకొన్నారు.

మహాప్రవక్త ముహమ్మద్
సల్లల్లాహు అలైహి వ సల్లం
తన అనుచరులకు వినిపించారు
కంఠస్థం చేయించారు
గ్రంథస్థం చేయించారు కూడ.

మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం
కాలంలో ఇరువది మందికి పైగా ఆయన

అనుచరులు పూర్తిగా కంఠస్థం చేశారు
వారిలో చాలా మంది వ్రాసి పెట్టారు.
ఉబయ్యి ఇబ్నె కాఅబ్ రజిఅల్లాహు అన్హూ
ముఅజ్ ఇబ్నె జబల్ " "
జైద్ ఇబ్నె సాబిత్ " "
అమీజైయిద్ " "
పూర్తిగా కంఠస్థం చేసుకొన్నారు
మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు
వినిపించారు.
తాము చేసిన కంఠస్థం నిష్కళంకంగా ఉందని
నిరూపించుకొన్నారు.

కంఠస్థం చేసే పద్ధతి ఈనాటికి ఉంది
మున్ముందు కూడా ఇన్షా అల్లాహ్ ఉంటుంది.
ముస్లిం సమాజంలో చాలా మంది కంఠస్థం చేసుకుంటారు
ముస్లింల హృదయాలలో అల్లాహ్ భద్రపరిచాడు.

# 8

## దివ్యఖుర్ఆన్ పుస్తక రూపంలో ఎలా వచ్చింది

దివ్యఖుర్ఆన్:

పుస్తక రూపం ఎలా దాల్చింది?

మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం పై అవతరిస్తుంటే ఆయన సహచరులు ఆ వాక్యాలను వ్రాసుకొన్నారు.

అవతరించినప్పుడు జైద్ బిన్ సాబిత్ రజిఅల్లాహు అన్హును
మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)
వ్రాసికొమ్మని చెప్పేవారు, ఆయతులను వల్లించేవారు.

జైద్ బిన్ సాబిత్ రజి అల్లాహు అన్హు
మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు లేఖకునిగా పనిచేసేవారు.

మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రపంచం వీడేలోపు పూర్తిగా అనేక వ్రాత వస్తువులపై వ్రాయ బడింది.

వ్రాయబడిన ప్రతులను ఏం చేశారు?

మొదటి ఖలీఫా హజ్రత్ ఉమర్ రజి అల్లాహు అన్హు కాలంలో ఖుర్ఆన్ వ్రాతప్రతులను సమీకరించడమయింది.

సక్రమంగా పొందుపరచడమయింది.
రెండు అట్టల మధ్య పూర్తిగా భద్రపరచడమయింది.
చక్కగా పేర్చిన ఈ ప్రతిని మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)
అనుచరులు జాగ్రత్తగా పరిశీలించడమయింది.

ఈ ప్రతిని జైద్ ఇబ్నె సాబిత్ రజి అల్లాహు అన్హు
పర్యవేక్షణలో ముసాయిదాగా తయారు చేయడమయింది.

**ఆ తరువాత ఏం చేశారు?**

హజ్రత్ ఉస్మాన్ ఇబ్నె అఫ్ఫాన్ రజి అల్లాహు అన్హు
ఖలీఫాగా
ఉన్న కాలంలో పై ఖుర్ఆన్ ముసాయిద కాపీలు
చేయించి ప్రజలకు పంపారు.
ఈ దినం మన చేతుల్లో ఉన్న ఖుర్ఆన్ గ్రంథం ఆ ప్రతికి
ప్రతిరూపమే.
ఈ గ్రంథ ప్రతులలో ఒక్క పదం కూడ
మార్చడం కాని, వదలివేయడం గాని జరుగలేదు.

ఖుర్ఆన్ గ్రంథంలోని ప్రతిపదం
పొల్లుపోకుండా భద్రపరుచబడింది.

అల్లాహ్ దివ్యఖుర్ఆన్ గ్రంథాన్ని కాపాడారు.
ఈనాడు మన చేతుల్లో ఉన్న ఖుర్ఆన్ ఆ గ్రంథపు ప్రతి
రూపమే.
ప్రళయం వరకు దివ్యఖుర్ఆన్ గ్రంథం రక్షింపబడుతుంది
కూడ.

# 9

# దైవం ప్రసాదించిన చివరి గ్రంథం

దైవం మానవాళి కోసం
ప్రసాదించిన చివరి గ్రంథం:
దివ్యఖుర్ఆన్.
ఉత్తమోత్తమ గ్రంథం ఖుర్ఆన్ -యె- కరీం.
అల్లాహ్ పలుకుల గ్రంథం -
కలాముల్లాహ్
అల్లాహ్ ఇచ్చిన గ్రంథం -
కితాబుల్లాహ్.

కితాబ్-ఉల్లాహ్ ఎందుకు ప్రసాదించబడింది?
చిరకాలం మానవుల హితబోధ కోసం
నిత్య సత్యంగా ఉండడాని కోసం
పరిపూర్ణ చివరి హితోపదేశం కోసం
మానవులలోని మలినాన్ని
తొలగించే సంస్మరణ కోసం.

దివ్యఖుర్‌ఆన్ ఏ భాషలో ఇవ్వబడింది:
మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంపై
అరబ్బీ భాషలో అవతరించబడింది.

'ఖుర్‌ఆన్' అనే పదానికి అర్థమేమిటి?
అరబ్బీ భాషలో 'ఖుర్‌ఆన్'
అంటే చదవడం.
కంఠస్థం చేసి వల్లెవేయడం
మాటిమాటికి చదివి వినిపించడం.

అందుచేతనే:
ప్రపంచంలోని గ్రంథాలలో కెల్లా
అమితంగా చదువబడే గ్రంథం ఖుర్‌ఆన్.
కంఠస్థం చేసి వినిపించబడే గ్రంథం ఖుర్‌ఆన్.
మహిమాన్వితమైన మహోజ్వల గ్రంథం ఖుర్‌ఆన్.

# 10

## ఖుర్ఆన్‌కు ఉన్న పేర్లు

ఖుర్ఆన్ గ్రంథానికి అనేక పేర్లున్నాయి.

అతిసాధారణంగా ఈ గ్రంథాన్ని ఖుర్ఆన్ -యె- కరీం అంటారు.
ఖుర్ఆన్-యె-కరీం అంటే అమిత గౌరవప్రదమైన గ్రంథం.

ఖుర్ఆన్-యె-కరీంను ఇంకా ఏమని పిలుస్తారు?
ఈ గ్రంథాన్ని అల్-హుగా అని అంటారు.
అల్-హుదా అంటే 'హితోపదేశం.'
ఖుర్ఆన్ గ్రంథం హితోపదేశం చేసే గ్రంథం.

ఈ గ్రంథాన్ని అల్-ఫుర్ఖాన్ అని అంటారు.
ఫుర్ఖాన్ అంటే మంచి చెడుల తారతమ్యం చూపడం.
అల్-ఫుర్ఖాన్ గ్రంథం మంచిచెడుల మధ్య
సత్యాసత్యాల మధ్యగల
తారతమ్యం తెలుపు గ్రంథం.
అల్‌ఫుర్ఖాన్ గ్రంథం
నిజానిజాలకు గీటురాయి.

ఈ గ్రంథాన్ని అజ్జిక్ర్ అని అంటారు.
జిక్ర్ అంటే మరువకుండా జ్ఞాపకం చేసుకోవడం
నిజప్రభువును ఆరాధిస్తూ ఆయనకు
విధేయులై ఉండాలని
ఈ గ్రంథం మనకు గుర్తు చేస్తుంది.
జీవితంలో మానవాళికి బాధ్యతల మననం చేయిస్తుంది.

ఈ గ్రంథాన్ని అల్-ఇమామ్ అని కూడా అంటారు.
'ఇమాం' అంటే నాయకుడు.
అల్-ఇమాం అనబడే ఈ గ్రంథం
మనల్ని సన్మార్గం వైపు నడిపిస్తుంది.
ఈ గ్రంథం మానవాళి జీవితాలను శుభప్రదం చేస్తుంది.
సంతోషంగా ఉండేట్లు చేస్తుంది.
ఈ సుఖసంతోషాలు చిరకాలం ఉంటాయి.

ఈ గ్రంథాన్ని అల్ హకీం అని కూడా అంటారు.
హకీం అంటే వివేకం.
అల్-హకీం అనే గ్రంథం సత్యాన్ని
పొందడానికి సూచనలనిస్తుంది.
ఈ గ్రంథం వివేకంతో నిండి ఉన్న హితబోధ.
వివేకం పొందిన వ్యక్తి నిశ్చయంగా
రాణిస్తాడు, విజయం సాధిస్తాడు.

# 11

# దివ్యఖుర్ఆన్ అధ్యాయాలు, వివిధ భాగాలు మరియు కాండములు

దివ్యఖుర్ఆన్ ఎలా విభజించబడింది:

ముఖ్యంగా మూడు విధాలుగా విభజించబడింది.

మొదటి విభాగం అధ్యాయం, సూర

రెండవ సమాన విభాగాలు మంజిల్

మూడవ విభాగం 'జుజ్' లేదా 'పార.'

ఖుర్ఆన్‌లో 114 సూరాలు/అధ్యాయాలున్నాయి.

కొన్ని అధ్యాయాలు చిన్నవి, కొన్ని పెద్దవి.

అన్నిటికంటే పెద్ద సూరాలో 286 అయతులు/ వాక్యాలున్నాయి.

అన్నిటికంటే చిన్నసూరాలో 3 అయతులు/వాక్యాలున్నాయి.

ఖుర్ఆన్‌ను ఏడు సమభాగాలుగా విభజించారు.

వీటిని మంజిల్ అంటారు.

ఈ విభాగాలు ఖుర్‌ఆన్ పఠనానికి అనుకూలంగా ఉంటాయి.

ప్రతిదినం ఒక మంజిల్ పారాయణం చేస్తే

ఖుర్‌ఆన్ పఠనం ఏడు దినాలలో అంటే ఒక వారంలో పూర్తవుతుంది.

దివ్యఖుర్‌ఆన్‌ను 30 భాగాలలో

కూడా విభజించడమయింది.

ప్రతి భాగాన్ని అరబ్బీ భాషలో జుజ్ పారశీకం మరియు

ఉర్దూలో 'పార' అని అంటారు.

ప్రతిదినం ఒక జుజ్ పారాయణం చేసినట్లయితే

ముప్పది దినములలో

పూర్తి ఖుర్‌ఆన్ పారాయణం చేయవచ్చు.

అలాగే ప్రతి సూరాను మరికొన్ని

భాగాలుగా విభజించడమయింది.

ఈ భాగాలన్ని అనుదిన దివ్యఖుర్‌ఆన్ పారాయణాన్ని సుగమం చేస్తాయి.

కంఠస్థం చేయడానికి ఉపకరిస్తాయి.

# 12

# ఖుర్ఆన్‌లోని పదజాలాలు

ఖుర్ఆన్‌లో ఉన్న పదజాలాన్ని
ఆయహ్ (ఆయతు) అని అంటారు.
ఖుర్ఆన్ వాడిన భాషలో ఆయహ్ అంటే పద సమూహం.

రెండు లేక రెండిటికన్నా ఎక్కువ 'ఆయహ్'
ఉంటే వాటిని ఆయాత్ (ఆయతులు) అని అంటారు.
ఆయహ్ చిన్నదైనా కావచ్చు పెద్దదైనా కావచ్చు
అతిచిన్న ఆయతులో కనీసం రెండు పదాలుంటాయి.
పెద్ద ఆయహ్‌లో పన్నెండు లేక ఇంకా ఎక్కువ
పదాలుంటాయి.
అరబ్బీ భాషలో ఆయహ్ అంటే చిహ్నం.

దివ్యఖుర్‌ఆన్‌లోని 'ఆయహ్'
అల్లాహ్‌ను సూచించే చిహ్నం.
ఆయహ్ అంటే గుర్తు, సూచన.

ఖుర్‌ఆన్‌లో ఉన్న ఆయతులు అల్లాహ్‌ను గుర్తు చేస్తాయి.
ఖుర్‌ఆన్‌లోని ఆయతులు అల్లాహ్ పలుకుల చిహ్నాలు.
అల్లాహ్ సృష్టించినవి ప్రపంచంలో ఎన్నో ఉన్నాయి, అవన్ని ఆయాతులే.
అల్లాహ్ సృష్టిని కూడా ఆయతు అని అంటారు.

ప్రకృతిలో మనకు కనబడే
సూర్యచంద్రాదులు కూడా
అల్లాహ్ ఇచ్చిన గుర్తులు.
చిహ్నాలు, అవి ఆయన ఆయతులే.

# 13

## ఖుర్ఆన్‌లో ఉన్న సూరాలు

అరబ్బీ భాషలో ఒక అధ్యాయాన్ని
సూరః అని అంటారు.
రెండు, రెండుకన్నా ఎక్కువ అధ్యాయాలు
తెలుపడానికి 'సూఅర్' (సూరాలు) అని అంటారు.

సూరః అర్థం కంచ, గోడ
సూరః అర్థం ఒక ప్రహరీ గోడ మధ్య ఉన్న స్థలం.
ఇంకా ఇతర ప్రహరీల మధ్య ఉన్న
స్థలాన్ని మరో స్థలంతో
వేరు చేయునది.

సూర అంటే ఒక మెటిక నుండి
మరో మెటికకు చేర్చునది అని కూడ అర్థం వస్తుంది.

దివ్యఖుర్‌ఆన్‌లో మొత్తం 114 సూరాలున్నాయి.
ప్రతి సూరాకు ఒక పేరంటూ ఉంది.
ప్రతి సూరఃలో ఆయతులున్నాయి.

అతి చిన్న సూరః పేరు
సూర-యె-కౌసర్.
ఇందులో ముచ్చటైన మూడు
ఆయతులున్నాయి.

అన్నిటికంటే పెద్ద సూరః పేరు
సూర-యె-బఖర.
ఇందులో 286 ఆయతులున్నాయి.

# 14

## ఖుర్ఆన్‌లో ఉన్న అధ్యాయాలు, వాటి పేర్లు

ఖుర్ఆన్‌లో ఉన్న అధ్యాయాలను సూరాలు అని అంటారు.

ఖుర్ఆన్‌లో 114 సూరాలు (అధ్యాయాలు) ఉన్నాయి.

ప్రతి సూరఃకు ఒక పేరు ఉంది.

ఈ సూరాలకు పేర్లు ఎవరు పెట్టారు?

అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం

ప్రతి సూరఃకు ఒక పేరు ఇచ్చారు.

సూరః పేరు ఎలా పెట్టారు:

సాధారణంగా సూరఃలో వాడబడిన ఒక

పదం నుండి ఆ సూరఃకు పేరివ్వడం జరిగింది.

కొన్ని సూరాలకు అందులో ప్రస్తావించబడిన వృత్తాంతాన్ని

మరికొన్ని సూరాలు అందులో చర్చించబడ్డ సబ్జెక్టును బట్టి

పేర్లు ఇవ్వబడ్డాయి.

అంటే సూరఃలో ప్రస్తావించబడిన వృత్తాంతం లేదా చర్చించబడిన అంశాన్ని బట్టి సూరఃకు నామకరణం చేయడమయింది.

కొన్ని సూరాలు వాటి పేర్ల పట్టిక ఇక్కడ ఇవ్వబడింది:

| అరబ్బీ భాషలో సూరః పేరు | తెలుగులో దాని అర్థం |
|---|---|
| సూరః అల్ ఫాతిహా | 'ప్రారంభం'లో ఉన్న సూర |
| సూరః అల్ బఖరః | 'ఆవు'ను గురించిన సూర |
| సూరః ఆలి ఇమ్రాన్ | 'ఇమ్రాన్ కుటుంబం' ప్రస్తావించబడిన సూర |
| సూరః అన్నిసా | 'మహిళలు' ప్రస్తావించబడిన సూర |
| సూరః మాయిద | 'వడ్డించబడిన విస్తరి' గురించిన సూర |
| సూరః అన్ఆమ్ | 'పశువులు' గురించిన సూర. |

# 15

## దివ్యఖుర్ఆన్ పారాయణం చేసే పద్ధతి

ఖుర్ఆన్ అల్లాహ్ పలికిన సత్య వచనం.

ఖుర్ఆన్ పట్ల సాధ్యమైనంత

గౌరవం చూపడం మన బాధ్యత.

ఖుర్ఆన్ పఠనం గౌరవప్రదమైన

పద్ధతిలో చేయాలి.

ఖుర్ఆన్ పరిశుభ్రమైన స్థలంలో పెట్టాలి.

ఖుర్ఆన్ ముట్టుకొన్నప్పుడు, పట్టుకొన్నప్పుడు

ఒకచోట నుండి మరో చోటుకు

తీసుకొని వెళ్ళే సమయంలో

మన బట్టలు, శరీరం పరిశుభ్రంగా ఉండాలి.

ఖుర్ఆన్ పఠనానికి ముందు

ఉజూ చేయాలి (చేతులు, ముఖం, కాళ్ళు ఒక పద్ధతి ప్రకారం కడుక్కోవాలి.)

ఖుర్ఆన్ పఠనం అల్లాహ్ ఆరాధనలలో ఒకటి.

ఖుర్ఆన్ పఠన ప్రారంభం 'తఅవ్వుజ్'తో చేయాలి.
తఅవ్వుజ్ అంటే 'ఛీద్కరించిన షైతాను నుండి
అల్లాహ్ శరణు వేడుతూ' అని అర్థం.

ఆ తరువాత 'తస్మియ' చదువాలి.
తస్మియ అర్థం-
'అపార కృపాశీలుడు, పరమ దయాళువు అయిన అల్లాహ్
పేరుతో ప్రారంభిస్తున్నాను.'

ఖుర్ఆన్ పారాయణం ఏ పూటకు ఆ పూట ముగిస్తూ
'సదఖల్లాహుల్ అలియ్యుల్ అజీమ్' అని చదవాలి.
దీని అర్థం-
'అల్లాహ్, మహోన్నతుడు, సత్యం పలికాడు.'

# 16

## ఖుర్ఆన్ సులభతరం చేయబడింది

చదవడానికి,
నేర్చుకోవడానికి
అవగాహన చేసుకోవడానికి
జ్ఞాపకం చేసుకోవడానికి
ఖుర్ఆన్ సులభతరం చేయబడింది.

దివ్యఖుర్ఆన్‌లో ఇలా ఉంది:
వలఖద్ యస్సర్నల్ ఖుర్ఆన్ లి జ్జిక్ర్

దీని అర్థం:
నిశ్చయంగా మేము దివ్యఖుర్ఆన్‌ను
అవగాహన చేసుకొనేందుకు
జ్ఞాపకం పెట్టుకొనేందుకు
సులభతరం చేశాము.

కోటానుకోట్ల సంఖ్యలో
ప్రపంచంలో ఉన్న ముస్లింలు
ప్రతి దినం ఖుర్ఆన్ చదువుతారు.
ముస్లిం బాలబాలికలు చిన్న వయస్సులో
ఉన్నప్పటినుండి ఖుర్ఆన్ చదవడం ప్రారంభిస్తారు.

చక్కగా మంచి ఉచ్చారణతో
ఖుర్ఆన్ చదువ నేర్పిన వ్యక్తిని
'ఖారి' లేదా ముఖ్రి అని అంటారు.
ఖారి అంటే మిన్న అయిన
ఉచ్చారణ సుస్వరంతో
ఖుర్ఆన్ పఠించువాడని అర్థం

ముస్లింలు శైశవదశలోనే
ఖుర్ఆన్ చదవడం ప్రారంభించకముందే
ఖుర్ఆన్ కంఠస్థం చేయ మొదలుపెట్టుతారు.
లక్షలాది ముస్లింలు, బాలబాలికలతో సహా
మొత్తం ఖుర్ఆన్ కంఠస్థం చేస్తారు.

ఖుర్ఆన్ కంఠస్థం చేసిన వ్యక్తిని
హాఫిజ్-యె- ఖుర్ఆన్ అని అంటారు

హాఫిజ్-యె- ఖుర్ఆన్ అంటే
ఖుర్ఆన్ కంఠస్థం చేసిన వ్యక్తి
ఖుర్ఆన్ గ్రంథాన్ని సురక్షంగా కాపాడే వ్యక్తి.

అబ్బాయిలు, అమ్మాయిలు, సోదరులారా
మనం ఖుర్ఆన్ చదవడం నేర్చుకోవాలి
మనం సాధ్యమైనంతవరకు ఖుర్ఆన్ కంఠస్థం చేసుకోవాలి
చదివిన ఖుర్ఆన్ అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి
ఖుర్ఆన్ పఠనం, కంఠస్థం చేయడం
అవగాహన చేసుకోవడం మనకోసం అల్లాహ్ సులభతరం
చేశాడు.

# 17

# ఖుర్ఆన్ పఠనం నేర్చుకోవడం

ఖుర్ఆన్ చదవడం తప్పకుండా నేర్చుకోవాలి.
తద్వార అల్లాహ్ మనకిచ్చిన హితవులు తెలుస్తాయి.
ఇతరులకు ఖుర్ఆన్ చదవడం నేర్పాలి కూడ.

మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) అన్నారు:
ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వఅల్లమహూ

మీలో ఉత్తముడు
ఖుర్ఆన్ పఠనం నేర్చినవాడు

ఖుర్ఆన్ పఠనం ఇతరులకు నేర్పినవాడు.
ఖుర్ఆన్ పఠనం పుణ్యదాయకం
చదివిన ప్రతి అక్షరం పది పుణ్యాలను
సంక్రమింపజేస్తుంది.

ఖుర్‌ఆన్ పఠనం చేసే వ్యక్తి
పండిన ఫలం లాంటివాడు.
మంచి సువాసన వెదజల్లే
రుచి నిచ్చే రసభరిత
పండు లాంటివాడు. ఖారీ-యె-ఖుర్‌ఆన్.

ముస్లింలు ఖుర్‌ఆన్ పఠనం నేర్చుకోవాలి
సాధ్యపడినంత మేరకు ఖుర్‌ఆన్ కంఠస్థం చేసుకోవాలి.
ఖాళీగా ఉన్న ఇల్లు శోభరహితం అవుతుంది.
అలాగే ఖుర్‌ఆన్ కొద్దిపాటికూడా జ్ఞాపకం చేయని
వ్యక్తి హృదయం కళాహీనం అవుతుంది.

# 18

# ఖుర్ఆన్ పఠనం

ఖుర్ఆన్ పఠనం చేయడానికి అరబ్బీలో తిలావత్ అంటారు.

తిలావత్ అంటే ఖుర్ఆన్ అడుగుజాడల్లో వెళ్ళడం,

ఖుర్ఆన్ గ్రంథాన్ని హితోపదేశ గ్రంథం చేసుకోవడం

ఖుర్ఆన్ పఠనం వల్ల మనకు హితోపదేశం కలుగాలి

ఖుర్ఆన్ పఠనంలో ఏకాగ్రత ఉండాలి

అల్లాహ్ మనల్ని చూస్తున్నాడను భావం మనలో ఉండాలి.

## ఖుర్ఆన్ అల్లాహ్ పలుకులు

అల్లాహ్ ఖుర్ఆన్ ద్వారా మనల్ని పలుకరిస్తున్నాడు

ఖుర్ఆన్ పఠన సమయంలో అల్లాహ్ పలుకులు వింటున్నాం

అనే భావన మనలో ఉండాలి.

ఖుర్ఆన్‌లో ఉన్న ప్రతి పదము మనకు హితవునిస్తూంది.

ఖుర్‌ఆన్ పఠన సమయంలో మనం

అల్లాహ్‌తో ముచ్చటిస్తున్నట్లు ఉండాలి.

ఖుర్‌ఆన్ పఠనం చేసే వ్యక్తికి అల్లాహ్ ప్రతిఫలం ఇస్తాడు

ఖుర్‌ఆన్ పఠనం ద్వారా, అందులోని హితవులననుస రించడంలో

మనకు అనేక బహుమానాలు లభిస్తాయని నమ్మాలి

ఖుర్‌ఆన్ పఠనం చక్కగా ఉండాలి

ఇంపైన స్వరంతో మధురంగా చదువాలి

ఖుర్‌ఆన్ పఠనం మనం శ్రద్ధతో వినాలి అర్థం చేసుకోవాలి.

**ఖుర్‌ఆన్ పఠన సమయంలో**

ఎవరైనా మనకు సలాం చేస్తే

'వ అలైకుం సలాం' అని బదులు పలుకుతూ

ఖుర్‌ఆన్ పఠనం సాగించాలి.

నమాజు కోసం అజాన్ (పిలుపు) వింటే ఖుర్‌ఆన్ పఠనం ఆపి

అజాన్ (పిలుపు)కు జవాబు పలుకాలి.

# 19

## ఖుర్ఆన్ పఠనం సక్రమంగా చేయడం

సక్రమంగా ఏ మంచి పనిచేసినా

అది అల్లాహ్‌కు నచ్చుతుంది.

సక్రమంగా మనం ఖుర్ఆన్ పఠనం చేయాలి

ఖుర్ఆన్ పఠనం గురించి అల్లాహ్ ఇలా ఆదేశించారు.

ఫఖ్రవూ మాతయస్సర మినల్ ఖుర్ఆని

"సులభంగా సాధ్యమైనంతవరకు

ఖుర్ఆన్ పఠనం చెయ్యండి"

సులభసాధ్యమైనంత ఖుర్ఆన్

పఠనం మనం చేయాలి.

ఖుర్ఆన్ పఠనం ప్రతిదినం చేయ

అలవాటు చేసుకోవాలి.

సక్రమంగా ప్రతిదినం
దివ్యగ్రంథ పారాయణం చేస్తే
అల్లాహ్‌ను స్మరించుకోవడమవుతుంది.

అనుదిన ఖుర్‌ఆన్ పఠనం
దైవహితోపదేశాలను
నేర్చుకొనే వీలు కల్పిస్తుంది.
వాటిని జ్ఞాపకం చేసుకొనే
భాగ్యం కలుగుతుంది.

మంచిపనులు చేయడం
చెడుకు దూరంగా ఉండడం
ఖుర్‌ఆన్ సక్రమ పఠనం వల్ల
సాధ్యమవుతుంది.

# 20

## ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకోవడం

ఖుర్ఆన్ గ్రంథం అరబ్బీ భాషలో అవతరించబడింది

ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకోవాలంటే అరబ్బీ భాష నేర్చుకోవాలి.

అరబ్బీ భాషను నేర్చుకొనేంత వరకు మనం ఏమి చేయాలి?

మనకు తెలిసిన భాషలో ఖుర్ఆన్ బోధనలను చదువుకొని అర్థం చేసుకోవాలి.

ఖుర్ఆన్ గ్రంథం అనేక ప్రపంచ భాషలలో అనువదించ బడింది.

ఖుర్ఆన్ గ్రంథానువాదాలు మనకు తెలిసిన భాషలలో ఉండడం వల్ల

దాని భావార్థాలను మనం తెలుసుకోగలుగుచున్నాం

ఖుర్ఆన్ గ్రంథం ఆంగ్లభాషలో మరియు ఇతర భాషలలో అనువదించబడింది.

అనువదించబడిన గ్రంథాల పేర్లు వాటి ననువదించిన
పండితుల పేర్లు
కొన్ని ఇవ్వబడ్డాయి.

**ఖుర్ఆన్ గ్రంథానువాదం పేరు**
**అనువదించిన పండితులపేర్లు**

ది హోలి ఖుర్ఆన్ టెక్ట్స్,
ట్రాన్స్‌లేషన్ & కామెంటరీ
**అబ్దుల్లా యూసుఫ్ అలీ**

ది మీనింగ్ ఆఫ్ ది గ్లోరియస్ ఖుర్ఆన్
**ముహమ్మద్ మార్మడ్యూక్ పిక్తాల్**

ది మీనింగ్ ఆఫ్ ది ఖుర్ఆన్
**అబుల్ ఆలా మౌదూది**
(తెలుగు అనువాదాలు - దివ్యఖుర్ఆన్)
- ఖుర్ఆన్ అవగాహనం

ది మెసేజ్ ఆఫ్ ది ఖుర్ఆన్
ముహమ్మద్ అసద్

# 21

# నిత్య జీవితంలో ఖుర్‌ఆన్‌ను అనుసరించడం

ఖుర్‌ఆన్‌లో ఉన్నది అల్లాహ్ పలుకులు
ఇది నిజమని మనం నమ్మాలి
అనుదినం ఖుర్‌ఆన్ గ్రంథం చదువాలి
ఎంత సాధ్యమో అంత చదువడం మంచిది.
ఖుర్‌ఆన్‌లో ఉన్న ప్రబోధనలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

ఖుర్‌ఆన్ ఏం చేయమని కోరుతుందో మనం తెలుసుకోవాలి
ఖుర్‌ఆన్ హితవుల ప్రకారం మనం నడచుకోవాలి.
ఖుర్‌ఆన్ నుండి తెలుసుకొన్న జ్ఞానాన్ని ఇతరులకు పంచిపెట్టాలి.

**ఖుర్‌ఆన్ బోధనల ప్రకారం**
జీవితం గడిపేవారంటే అల్లాహ్‌కు ఇష్టం
అటువంటి వారిని చూస్తే ఆయన సంతోషపడుతాడు.
అల్లాహ్ మన దైవం
ఆయన సంతోషం మన ధ్యేయం.
ఆ ధ్యేయం కలవారే సర్వోత్తములౌతారు.

# 22

## ఖుర్‌ఆన్ మనకు ప్రబోధిస్తుంది

ఖుర్‌ఆన్‌లోని ప్రతిపదం అల్లాహ్ పలికిన సత్యం
ఖుర్‌ఆన్‌లో ఉన్నది అంతా యదార్థం.
ఖుర్‌ఆన్ ఆవిర్భావం
మనలను సత్యం తెలిపేందుకే.

ఇందులోని సందేశం:
అందరికీ నిజమైన దైవం అల్లాహ్ ఒక్కడే.
ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్
అల్లాహ్ ఎంపిక చేసిన చివరి ప్రవక్త.

ఖుర్‌ఆన్ గ్రంథం తెలుపుతుంది:
దైవ విధేయత, దైవారాధన
దైవాన్ని కొలువడం, మంచిని చేయడం
చెడు నుండి దూరంగా ఉండడం
మంచి చెడుల మధ్య వ్యత్యాసం

ఖుర్‌ఆన్ ఇంకా ఏమని ప్రబోధిస్తుంది:
మనం అల్లాహ్‌ను విశ్వసించాలి
మనం అల్లాహ్ పట్ల నమ్మకం కలిగి ఉండాలి
మనం ఎల్లప్పుడు పరులకు న్యాయం చేయాలి
మనం ఎల్లప్పుడు సుఖశాంతులతో
దైవం పట్ల భయం కలిగి సామరస్యంతో ఉండాలి.
ఇహపరాలలో విజయం కోసం జీవించాలి.

## 23

# ఖుర్‌ఆన్ మన తోడు

మంచి పుస్తకం మనిషికి తోడు
ఖుర్‌ఆన్ పుస్తకం అల్లాహ్ ఇచ్చిన గ్రంథం
పుస్తకాలన్నిటిలో శ్రేష్ట గ్రంథం.
అల్లాహ్ ఇచ్చిన ఖుర్‌ఆన్ మనకు హితవు నిస్తుంది
అందువలన ఈ పుస్తకం మనం చదవాలి.
మంచి హితవులను స్వీకరించాలి
ఖుర్‌ఆన్ మనకు తోడుగా ఉండాలి
అదే మనకు శ్రేయాన్నిస్తుంది.
ఖుర్‌ఆన్ ద్వారా అల్లాహ్ మనతో ముచ్చటిస్తున్నాడు
ఖుర్‌ఆన్ గ్రంథం చదువడం వల్ల
అల్లాహ్ పలుకులను మనం ఆలకిస్తాం.
ఖుర్‌ఆన్‌ను పఠిస్తూ అల్లాహ్‌ను ఆరాధిస్తాం
ఖుర్‌ఆన్ పఠించేంత వరకు
అల్లాహ్ మనకు తోడు అని తలుస్తాం.
అన్ని నేస్తాలకన్నా అల్లాహ్‌తో నేస్తం మిన్న
ఖుర్‌ఆన్ తోడుగా ఉంటే అల్లాహ్ తోడు ఉన్నట్లే.
ఖుర్‌ఆన్ తోడువల్ల అల్లాహ్ కృప మనకు ఉంటుంది.
అందువలన
ఖుర్‌ఆన్‌కు మించిన తోడు
మనకెవరు లేరు.

# 24

# ఖుర్ఆన్ హితవులు

ఖుర్ఆన్ ఏమని ఘోషిస్తుంది:

అల్లాహ్ ఒక్కడే దైవం
ఆయనే మనలను సృష్టించాడు.
పోషిస్తున్నాడు.
ఆయన అందరికి అమిత కరుణామయుడు
దయార్ధ హృదయుడు.
అందులో ఉన్నది
విశ్వం, ఆయన సొత్తు
మనం ఆయన్నే ఆరాధించాలి
ఆయనకే విధేయులై ఉండాలి
ఆయన్నే కొలవాలి.
అల్లాహ్ మానవులకు హితవులిచ్చాడు
ఆయన ప్రవక్తలను పంపి
ఆయన సందేశహరులను ఎన్నుకొని
ఆయన గ్రంథాలనవతరింపజేసి
చివరి దైవప్రవక్తగా ముహమ్మద్
సల్లల్లాహు అలైహి వసల్లంను
ప్రపంచంలో పంపి

చివరి గ్రంథం, పరిపూర్ణ గ్రంథం
ఖుర్ఆను అవతరింపజేసి
ఖుర్ఆన్ గ్రంథం యావత్తు మానవాళికి
ఎల్లకాలాల్లో హితవునిస్తుంది.
మనకు తెలియని జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది.
ఒకానొక దినం ఈ ప్రపంచం అంతం అవుతుంది.
ఎక్కడి వక్కడ ఆగిపోతాయి
రాలిపోతాయి
వినాశమౌతాయి.
ఆ దినాన్ని ప్రళయం అంటారు
అదే చివరి దినం.

ఇంకా ఏమంటుంది ఖుర్ఆన్:

మరణించిన వారందరు ఒక దినం మళ్ళీ
సజీవులౌతారు.
ఆ దినం మానవాళి పరిష్కార దినం.
మానవులు చేసిన పనులను
పరీక్షించి వారికి అల్లాహ్ న్యాయం చేస్తాడు.
ప్రపంచంలో మంచి పనులు చేసిన వారికి అల్లాహ్
బహుమానం ఇస్తాడు.
చెడుపనులు చేసినవారు శిక్షింపబడుతారు.
సజ్జనులకు స్వర్గ ప్రవేశం ఉంటుంది.
దుష్టుల కోసం నరక ద్వారాలు తెరువబడుతాయి.

**ఖుర్ఆన్ మనలను ఆదేశిస్తుంది:**

సత్యం పలుకండి
నీతి నిజాయితితో జీవించండి
ఎల్లప్పుడు మంచిని పెంచండి.
అల్లాహ్ సంతోషానికి పాత్రులవండి.

**ఇంకా ఖుర్ఆన్ ఏమని ఆదేశిస్తుంది:**

అబద్ధం పలుకకండి
పరుల సొమ్మును కాజేయకండి.
చెడుకు దూరంగా ఉండండి, దాని జోలికిపోకండి.
ఇస్లాం రావడం
జీవిత విధానం అన్ని కాలాల్లో
అన్ని ప్రాంతాల వారి కోసం
ఇస్లాం శ్రేష్టమైన జీవిత విధానం.
ఇస్లాం ననుసరించి మనం జీవించాలి.
ఇతరులకు ఇస్లాం సందేశం తెలియపరుచాలి.
మంచిని పెంచడం
చెడును త్రుంచడమే మన ధ్యేయం.




# ఇస్లాం ప్రబోధిని

(మొదటి భాగం)

ఈ భూమిపై మనం ఎలా బ్రతకాలి, ఆయనిచ్చిన వస్తువుల్ని మనం ఎలా వాడాలి, వాటి విధానం కూడ మాకు తెలియజేశాడు ప్రభువు. ఈ విషయ ప్రబోధనకోసం అల్లాహ్ ప్రవక్తల్ని పంపించాడు. ప్రవక్తలు ప్రభువు గ్రంథాల్ని కూడ తెచ్చి ఇచ్చారు. ఈ గ్రంథాలలో దైవాజ్ఞలున్నాయి. జీవితం గడిపే మార్గం ఉంది. ప్రవక్తల పరంపరలో మహాప్రవక్త ముహమ్మద్ (స) చివరివారు. వీరిపై దివ్యగ్రంథం ఖుర్ఆన్ను అవతరింపజేశాడు. మానవాళి కోసం పంపబడిన చివరి గ్రంథమిదే. ఈ గ్రంథం పొల్లుపోకుండ భద్రంగ ఉంది. అసలు రూపంలో ఉంది. దీనికంటే ముందు పంపబడిన గ్రంథాలలో ప్రజలు మార్పులు చేర్పులు చేశారు, కొన్నిటిని చిత్తు కాగితాల్లా వేస్టు చేసుకొన్నారు. కాని అల్లాహ్ స్వయంగా తన గ్రంథం ఖుర్ఆన్ను భద్రపరిచే బాధ్యత తీసుకొన్నాడు.

పేజీలు : 68 వెల రూ. 18-00

# ఇస్లాం ప్రబోధిని

(రెండవ భాగం)




మనందరిని అల్లాహ్‌యే సృష్టించాడు. అన్ని వస్తువుల్ని ఆయనే చేశాడు. అందరి అవసరాల్ని ఆయనే తీరుస్తున్నాడు. ఆయన ఇచ్చినదే అందరు అనుభవిస్తున్నారు. అందరిని ఆయనే బ్రతికిస్తున్నాడు. అందుచేతనే అందరు ఆయనకే దాసులు. సృష్టిలో ఉన్నవన్నీ ఆయన అధీనంలోనే ఉన్నాయి. భూమ్యాకాశాలు, సూర్యచంద్ర నక్షత్రాదులు, అన్నీ ఆయన ఉత్తర్వుల ననుసరించే పనిచేస్తున్నాయి. ఆయన ఆజ్ఞల వల్లనే గాలులు వీస్తున్నాయి, వర్షాలు కురుస్తున్నాయి. ప్రతి చిన్న పెద్ద వస్తువు ఆయన ఆజ్ఞలకే కట్టుబడి ఉంది. ఆయన హుకుం ప్రకారమే అన్నీ నడుస్తున్నాయి. మనం కూడ అలాగే నడచుకోవాలి. అందులోనే మన శ్రేయం ఉంది. అల్లాహ్ చెప్పిన ప్రకారమే నడచుకోవాలి, ఆయన చూపించిన బాటనే అనుసరించాలి. అదే సన్మార్గం. అంటే ఇస్లాంను అనుసరించడం అన్నమాట. ఇస్లాం ప్రకారం జీవితం గడిపే వ్యక్తి ముస్లిం అవుతాడు. ఇహపరాల లాభాలన్నీ ఇస్లాంలోనే ఉన్నాయి. ఇస్లామీయ నడవడికను పాటించే వ్యక్తిలో ఎన్నో మంచి గుణాలు కలుగుతాయి. ప్రపంచంలో ఆ వ్యక్తి శ్రేష్టమైన వ్యక్తిగా పరిగణించబడతాడు. అతనిలో అనేక మంచి గుణాలు కలుగుతాయి. ఇతరులు ఏ ఒక్క సుగుణంలో కూడా అతనితో పోటీపడలేరు.

పేజీలు : 76 వెల రూ. 18-00

# ఇస్లాం ప్రబోధిని

(మూడవ భాగం)




అల్లాహ్ పట్ల విశ్వాసం కలిగి ఉండడం అంటే: ఈ విశాల ప్రపంచం, కోటానుకోట్ల ప్రజానీకం స్వతహాగ పుట్టలేదు. వీటిని సృష్టించిన వాడంటూ ఒకడున్నాడు. ఆయన పేరు అల్లాహ్. ఆయన ఒక్కడే, ఎవరితోనూ లేడు. ఆయనకు తల్లి దండ్రులు లేరు, భార్యాబిడ్డలు లేరు. ఆయన లాంటి వారు ఎవరూ లేరు. అందరూ ఆయనకు దాసులే, ఆయనపై ఆధారపడ్డవారే. ఆయన ఎవరిపై కూడా ఆధారపడ లేదు. ఆయన ఆది మధ్యాంత రహితుడు. ఆయన సృష్టికర్త, యజమాని కూడా. ఆయనే మన పాలకుడు, ఆయనే మనలను సృష్టించాడు. ఆయన చేతుల్లోనే మన ప్రాణాలున్నాయి. ఆయన మన రాజ్యాధికుడు. విశ్వమంతటా ఆయన ఆజ్ఞ చెల్లుతుంది. ఆయనే మన ఆరాధ్య దైవం. ఆయన తప్ప ఇతరులెవ్వరు ఆరాధనకు అర్హులు కారు. ఆయన కరుణామయుడు, కృపాళువు. ఆయన దయాదాక్షిణ్యాలకు పయోధి. ఆయనే మన ప్రభువు. మనకు కావలసిన అన్నపానీయాలను ఇస్తున్నాడు. మన అవసరాలను తీరుస్తున్నాడు.

పేజీలు : 128 వెల రూ. 25-00



# ఇస్లాం ప్రబోధిని

(నాల్గవ భాగం)

మానవులకు దైవసందేశం అందజేసి రుజు మార్గం చూపేవారిని దైవప్రవక్తలు అంటారు. ప్రపంచం ఉనికిలోకి వచ్చి నప్పటి నుండే దేవుడు మానవాళికి రుజుమార్గం చూపడానికి తన ప్రవక్తలను పంపుతూ వచ్చాడు. ఆ ప్రవక్తలందరూ మనకు దైవసందేశం అంద జేశారు. దైవాభీష్టం తెలియజేశారు. ఇస్లాం గురించి బోధించారు. ముక్తిమార్గం ఏమిటో వివరించారు. ప్రవక్తలంతా సత్యవంతులు, నిజాయితీపరులు. వారందరూ వచ్చి ఏకైక దేవుడయిన అల్లాహ్‌ను విశ్వసించండని; ఆయన దైవత్వంలో, శక్తిసామర్థ్యాలలో, గుణగణాలలో ఎవరినీ భాగస్వాములు చేయరాదని; ఆయన్ని మాత్రమే ఆరాధించాలని; ఆయన తప్ప మరెవరూ ఆరాధనకు అర్హులు కారని, తమను అనుస రించండని; తమను అనుసరించడంలోనే ఇహపరలోకాల శ్రేయస్సు ఉందని చెప్పారు.

పేజీలు : 128  వెల రూ. 30-00

# బాలల సంవత్సరం

## ఇస్లాం సందేశం



నైతికంగ మరియు చట్టపరంగ మనిషి తన భార్యా పిల్లల ఖర్చు భరించాలి. వారికి కావలసిన అన్నపానీయాలు, బట్టలు, ఇల్లు, చికిత్స మొదలగు వాటి అవసరాలను తీర్చాలి. ఆర్థిక బాధ్యతల్ని విస్మరించడం, తనకు సంబంధించిన వారి పోషణ భారాన్ని మరువడం, వారిని అలాగే అన్నపానీయాలకు అలమటిస్తుండేట్లు వదలి పెట్టడం, చివరకు వారు వినాశమయ్యేట్లు వ్యవహరించడం మహా పాతకం. మహాప్రవక్త ముహమ్మద్ (స) ఇలా ప్రబోధించారు: ఎవరి వ్యయ భారంమోసి వారిని పెంచవలసిన బాధ్యత ఉందో దానిని మనిషి విస్మరిస్తే అతణ్ణి వినాశం చేసేందుకు ఆ పాపం చాలు.

(అబూదావూద్)

---

# సంతానానికి శిక్షణ



దైవం మనిషికిచ్చిన గొప్ప అనుగ్రహం సంతానమే. ఒక కుటుంబం సంతానం పట్ల కేంద్రీకరించి ఉంటుంది. సంతానం కుటుంబంలోని పెద్దలకు కన్నుల పండుగగా ఉంటుంది. వికసించిన పుష్పాల వలే కొడుకులు కూతుళ్ళు తల్లిదండ్రుల సమక్షంలో ఉంటారు. సంతానం కుటుంబ వ్యవస్థను తరతరాల వరకు సజీవ పరుస్తుంది. వైవాహిక దంపతుల మధ్య ప్రేమ, ఉత్సాహం పెరగడానికి సంతానం ప్రగాఢంగ తోడ్పడుతుంది. సంతానం వల్లనే వివిధ కుటుంబాల మధ్య సంబంధాలు పెరిగి బంధుత్వ సంబంధాలు ఏర్పడుతాయి. సమాజం వ్యాప్తిలోకి రావడం జరుగుతుంది. సంతానం వల్ల చేకూరే ప్రయోజనాలను దివ్యఖుర్ఆన్ హితవులు మరియు మహాప్రవక్త ఆదేశాలు తెలియ పరుస్తున్నాయి.

# జాతి నిర్మాణంలో నైతిక విలువలు



మానవునికి పశువుకు తేడా నీతి నడవడికలే. మనిషి ఇహపరాలలో కృతకృత్యుడు కావాలంటే అతనికి నైతికవిలువలే ఆధారమవుతాయి. వ్యక్తులు, సమాజం నైతిక విలువలు లేకుండా విజయవంతంగా మనగలగలేరు. జీవితంలోని ఏ రంగమైనా సరే నైతిక విలువలు పాటించకుండా మానవత్వం పరిణతి పొందజాలదు. ఏదైనా ఒక గ్రామం లేక పట్టణాన్ని తీసుకోండి, అక్కడి ప్రజలకు శాంతి రక్షణలు కావాలంటే ప్రజల జీవితం పవిత్రంగా ఉండాలి, ప్రాణానికి హాని లేకుండా ఉండాలి. ప్రజల హక్కులు పరిరక్షించబడాలి. హక్కుల పరిరక్షణ కోసం ప్రతి వ్యక్తికీ బాధ్యతలు ఉండాలి. అప్పుడే గ్రామాలు, పట్టణాలు శాంతికి నిలయాలవుతాయి.